AP POSTAL H/RMY/101/2018-20
తెలుగు దినపత్రిక

కోస్తా ఎన్‌కౌంటర్


సంపుటి : 3 సంచిక : 212 | ఆదివారం, జనవరి 6, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-
Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam

ఆరోగ్యశ్రీ బంద్



- తూర్పుగోదావరి జిల్లాల్లో నిలిచిపోయిన సేవలు
- బిల్లులు చెల్లించకపోవడంతో ప్రయివేటు ఆసుపత్రు నిరసన
- తీవ్ర ఇబ్బందులుపడుతున్న రోగులు
- చోద్యం చూస్తున్న ప్రభుత్వం

ఆరోగ్యశ్రీ అటకెక్కింది. ప్రయివేటు ఆసుపత్రుల ధనదాహంముందు పేదవాడి ప్రాణాలు ఓడిపోతున్నాయి. సర్కారీ నిర్లక్ష్యం ప్రజారోగ్యానికి ఘోరీకడుతోంది.



కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం : తూర్పుగోదావరిజిల్లాలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్‌అయినట్లు తెలుస్తోంది. గత వారం రోజులుగా జిల్లాలోని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులలో సేవలు బంద్ కావడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు నరకాన్ని చవిచూస్తున్నారు. అత్యవసర వైద్యసేవలు నిమిత్తం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు వెళుతుంటే మొండిచేయి చూపుతున్నారని బాధితులువాపోతున్నారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ పరిధిలోకి రాజమండ్రి, కాకినాడ నగరాలతో పాటు అన్ని ముఖ్యప్రాంతాలలోని కార్పొరేట్ మల్టీలెవెల్ ఆసుపత్రులు ఈసేవలకు మంగళంపాడేసినట్లుగా రోగుల నుంచి వినిపిస్తున్న వాదన. ఆసుపత్రులకు వెళుతుంటే రూ.10వేలు చెల్లిస్తేగానీ ప్రయివేటు ఆసుపత్రులలో ప్రవేసానికి అనుమతులు లభించడంలేదు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే కేసులలో కూడా ఇదే విదేవిధమైన విధానాన్ని అమలు చేస్తున్నారు. దీంతో పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులలో రోగులకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు లభించడంలేదన్న ఆరోపణలు ఎప్పడినుంచో ఉన్నాయి. ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్య సేవ అంటూ ఒక పక్క హైటెక్ ప్రచారం సాగిస్తుంటే మరొకవైపు తూర్పుగోదావరి జిల్లాలో ఆరోగ్యశ్రీవైద్య సేవలు నిలిచిపోవడం గమనార్హం. వారంరోజులుగా సేవలు నిలిచిపోయినప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వాసుపత్రులలో గుండె, కిడ్నీలు, న్యూరో, ఎముకలు, మూత్రపిండాలు వంటి ప్రధానమైన అవయవాలకు సంబంధించి వైద్య సేవలు ప్రజలకు లభించడంలేదు. పేరుకే ప్రభుత్వాసుపత్రులను సూపర్‌స్పెషాలిటీ స్థాయికి అభివృద్ధి చేసామంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి మంత్రులు, టిడిపి ఎంఎల్‌ఏల వరకూ తాజాగా మొదలైన జన్మభూమి వంటి కార్యక్రమాలలో కూడా తెగప్రచారం చేసుకోవడం కొసమెరుపు. మరోవైపు ఆరోగ్యశ్రీ పరిధిలోకి 1200 రకాలుగా వైద్యసేవలు అందిస్తున్నామని దాని నిమిత్తం ఒకొక్కక్క పేషెంట్‌కు రూ.2లక్షల 50వేల రూపాయలు ఖర్చుపెడుతున్నామని దానిని ఇప్పుడు 5లక్షలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం చూస్తుంటే అసలు లేదుగానీ కొసరు వేస్తున్నట్లు ఆయన ప్రకటన అద్దంపడుతోంది. - మిగతా 2లో..



పేదలకు మెరుగైన సేవలందించాలి

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

కోస్తాఎన్‌కౌంటర్, సర్పవరం : సమాజ హితమే పరమావధిగా గ్రామీణ, పేద ప్రజలకు అందుబాటులో మెరుగైన సేవలు అందించాలని భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వైద్యులను కోరారు. శనివారం ఉదయం స్థానిక రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలో నిర్వ హించిన కళాశాల వజ్రోత్సవం, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం రామ్‌కోసా స్వర్ణోత్సవ వేడుకలకు భారత ఉప రాష్ట్రపతి - మిగతా 2లో..



ఏసీబీకి చిక్కిన అవినీతి చేప



కోస్తా ఎన్ కౌంటర్, ఆత్రేయపురం : మండల పరిధి ఊబలంక గ్రామానికి చెందిన మేడపాటి సూర్రెడ్డి స్థానిక రైతులు వాసంశెట్టి వారి పొలెం పుంత రోడ్డును సర్వే చేయాలని కొన్నిరోజుల క్రితం అధికారులను కోరారు. ఆర్‌అండ్ బి అధికారులు సర్వే నిమిత్తం ఆత్రేయపురం మండలం వారికి ప్రతిపాదన చేయగా ఈ క్రమంలో ఆత్రేయపురం - మిగతా 2లో..



వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- వై వి సుబ్బారెడ్డి

కోస్తాఎన్‌కౌంటర్, గండేపల్లి : గండేపల్లి గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వైయస్సార్ సిపి రాష్ట్రనాయకులు వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా వై ఎస్ ఆర్ సి పి ని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు వై వి సుబ్బారెడ్డి అన్నారు. గండేపల్లి గ్రామంలోని గ్రామ మాజీ ఉప సర్పంచ్ మద్దిపట్ల - మిగతా 2లో..

చంద్రబాబు వల్ల అప్పుల ఊబిలో రాష్ట్రం

- 'నిన్ను నమ్మం బాబు' కార్యక్రమాల్లో వైసీపీ శ్రేణులు

కోస్తా ఎన్ కౌంటర్, రాజమహేంద్రవరం : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం కోటగుమ్మం సెంటర్ నుండి డీలక్స్ సెంటర్ వరకు 'నిన్ను నమ్మంబాబు' అనే నినాదంతో సిటీ కో–ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య - మిగతా 2లో.. మంత్రి



జిల్లా పరిషత్ అతిథి గృహంలో

రాచ మర్యాదలు

- ఏటా రూ. లక్షల్లో ప్రజాధనం వృదా
- కలెక్టర్ ఆదీనంలోకి వెళ్లనున్న గెస్ట్‌హౌస్



కోస్తాఎన్‌కౌంటర్, ఏలూరు ప్రతినిధి : జిల్లా పరిషత్ అతిథి గృహం పరాయి వ్యక్తుల అతిథి సేవల్లో తరిస్తోంది .అదికారులు, ప్రజా ప్రతినిధుల పేరుమీద గదులు పొంది కొందరు రాచమర్యాదలు పొందుతున్నారు. నిర్వహణ, పన్నులు,విద్యుత్, టెలిఫోన్ బిల్లుల పేరిట ఏటా లక్షల్లో ప్రజాధనం వృధా అవుతున్నా జడ్పీ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం గమనార్హం.

జడ్పీ అతిథి గృహానికి ఏళ్ల చరిత్ర ఉంది : జిల్లాకు వచ్చిన ప్రతి ఉన్నత స్థాయి వ్యక్తికి జడ్పీ రాచమర్యాదలతో ఆతిథ్యం ఇచ్చిన చరిత్ర ఉంది. అప్పట్లోనే నిర్వహణ పకడ్బందీగా ఉండేది. అధికార ప్రజాప్రతినిధులు ముఖ్యమైన నిర్ణయాలన్నీ జడ్పీ అతిథి గృహంలో జరిగేవి. నేడు ఈ గృహం స్వరూప స్వభావమే మారిపోయింది అత్యాధునిక హంగులతో నిర్మించిన జడ్పీ చైర్మన్ క్యాంపుకార్యాలయం సమావేశాలకు వేదికైంది.అతిథిగృహం ప్ర.జాప్రతినిధుల అనుచరులు, అధికారుల సహాయకులకు , వారి బందువుల ఆతిధ్యానికే పరిమితమవుతోంది.ఇలా బసచేసిన వారికి సౌకర్యాల కల్పనకే గడచిన మూడేళ్లలో జడ్పీ 4 లక్షల 60వేల రూపాయలు వెచ్చించింది. ఇందులో ఏప్రిల్ నుంచి 2010 ఫిబ్రవరి 2 వరకు అతిథి గృహంలో బల్బులు, ఏసి, ఫ్యానులు తదితరాలకే రూ.4 లక్షల వరకు చెల్లించారు. టెలిఫోన్ బిల్లులకు 7వేలు, ఏసి మరమ్మత్తులు, దుప్పట్లు, టవళ్ల కొనుగోళ్లకు 80వేలు వెచ్చించారు. ఉన్నత స్థాయి వ్యక్తులు వస్తున్నారంటూ హడావిడిగా ఖర్చు పెట్టారు. మున్సిపాలిటీకి చెల్లిస్తున్న పన్ను మామూలే. ఇవన్నీ కలుపుకుంటే మూడెళ్లలో సుమారు రూ. 10 లక్షలు వెచ్చించారు. ఇక్కడున్న 9 గదులకు అతిథుల నుంచి గత మూడేళ్లలో నామమాత్రపు ఫీజుగా వసూలు చేసిన మొత్తం మాత్రం రూ.56,350 మాత్రమే.

ఆదునికరణకు నోచుకోక: జడ్పి అతిథి గృహం కళావిహీనంగా మారింది. ఏళ్లుగా ఆధునిక సొగబులు అద్దటం లేదు సరికదా ఇక్కడ నిర్వహణకు తగిన సిబ్బంది లేరు.ఉన్న వ్యక్తికి తగిన పారితోషికం ఇవ్వరు. దీంతో ఉన్నత స్థాయి వ్యక్తులు ఇక్కడ బస చేయటానికి ఇష్టపడటం లేదు. ఇక అధికారులు, ప్రజాప్రగతినిధుల ద్వారా ఫోన్‌లు చేయించుకుని గదులు - మిగతా 2లో..

జనవరి 7న పాల్

రాజమండ్రి రాక



కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : ప్రపంచశాంతి రాయబారి, ప్రజాశాంతిపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా॥కె.ఎ.పాల్ జనవరి 7వ తేదీన రాజమహేంద్రవరం రానున్నట్లు పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ డా. హిప్నో కమలాకర్ తెలియజేసారు. శనివారం స్థానిక శుభగృహాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డా. కె.ఎ. పాల్ పర్యటన, కార్యక్రమ వివరాలు వెల్లడించారు. సోమవారం ఉదయం ఢిల్లీనుండి విశాఖపట్నం విమానాశ్రయంలో దిగుతారన్నారు. అక్కడనుండి రోడ్ మార్గంలో రాజమహేంద్రవరం చేరుకొని ఉదయం గం॥ 10.30 ని॥లకు పత్రికా - మిగతా 2లో..

ఢీ అంటే ఢీ



కోస్తాఎన్‌కౌంటర్, కాకినాడ సిటీ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం కాకినాడలో పర్యటన సందర్భంగా ఆయన కాన్వాయ్‌ని అడ్డుకొని, ఆయనకు వ్యతిరేకంగా ఆయన ఎదురుగానే నినాదాలు చేయడంతో బిజెపిపార్టీలో నూతన ఉత్సాహాన్నిచ్చింది. బిజెపి పార్టీపైనా, ఆపార్టీ ప్రధానమంత్రి నరేంద్రమోడీపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇష్టానుసారంగా మాట్లాడుతుండటంతో తమ వ్యతిరేకతను ఆయనకు ప్రతక్షంగా చూపించండపై నాయకులు, కార్యకర్తలలొ నైతిక స్థైర్యాన్నిచ్చింది. గత కొంత కాలంగా టిడిపి బిజెపి మధ్య పచ్చగడ్డి వేస్తె భగుమంటోంది. ఇరుపార్టీల నేతలు ఇష్టానురీతిన దుమ్మెత్తిపోసుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. మాకు ఏంచేసారని ప్రధానమంత్రి మోడిని చంద్రబాబు ప్రశ్నిస్తే, ఇచ్చి 20వేల కోట్ల రూపాయలు ఏ జేబులో పెట్టుకున్నారో చెప్పాలంటూ ప్రధానమంత్రి మోడీ కౌంటర్ ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇక రాష్ట్రంలో ఇరుపార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం మామూలుగా ఉండటం లేదు. ఒకరిపై ఒకరు పోటాపోటీగా వ్యక్తిగతంగా కూడా మాట్లాడుకుంటూ కత్తులు దూసుకుంటున్నారు. ఇక పర్యటనల విషయంలోనూ తమ వ్యతిరేకతను వ్యక్త పరిచేందుకు ఇప్పటికే టిడిపి తిరుపతిలో అలిపిరివద్ద వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన బిజెపి పార్టీ అధినేత అమిత్‌షాకు తమ నిరసనను తీవ్ర స్థాయిలో వ్యక్తంచేసారు. అప్పట్లో అది తీవ్ర సంచలనంగా మారింది. ఒక రాష్ట్రంలో బిజెపిని తిరగనివ్వమని రాష్ట్రాన్ని అన్యాంచేసారని చెబుతూ ఆపార్టీ అధినేత దగ్గర నుంచి నాయకుల వరకూ బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు. గుంటూరులో ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభకు వస్తుండటంపై టిడిపి పార్టీ నాయకుల నుంచి ఆపార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి నిరసనలు వ్యక్తమయ్యాయి. ఏమొహం పెట్టుకుని రాష్ట్రానికి వస్తున్నారంటూ చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేయడం ప్రశ్నార్థకమయ్యాయి. అయితే గుంటూరులో తలపెట్టిన మోడీ మీటింగ్ రద్దుకావడం తెలిసిందే. అయితే ఆప్రభావం కొనసాగుతూనే ఉంది. కానీ దానికి తగ్గట్టుగా కౌంటర్ ఇవ్వడంలో బిజెపి పార్టీ నాయకులు ఇవ్వడంలో విఫలమవుతున్నారన్న వాదన వినిపించింది. కేవలం మైకుల దగ్గర టివీ డిబేట్‌లలో గట్టిగా అరవడం తప్పించి టిడిపి వ్యతిరేకంగా ఆందోళనలు చేయడంలో నిస్సాహాయత వ్యక్తంచేస్తున్నారన్న అపవాదు వారిపైఉంది. దీనిని తొలగించుకోవడం కోసం అలాగే నరేంద్రమోడిని అడ్డుకుంటామన్న తెలుగుదేశంపార్టీ - మిగతా 2లో..

- టిడిపితో ముదురు యుద్ధమే...
- కాన్వాయ్ అడ్డుకోవడంతో పార్టీలో ఖుషీ...
- నిరసలు తెలపడం మాకూ వచ్చంటూ సంకేతాలు...
- ముందు ముందు ఇంకా సెగలు చూపుతామంటున్న నాయకత్వం...

చంద్రబాబు వల్ల అప్పుల ఊబిలో రాష్ట్రం

నారాచంద్రబాబునాయుడు ఆంధ్రరాష్ట్రాన్ని అన్ని విధాల దోచుకుతిని, రాష్ట్ర సంపదను మింగుతూ, రాష్ట్రాన్ని అప్పులలో ముంచి, వారి సొంత ఆస్తులను పెంచుకుంటున్నారన్నారు. జిల్లా కో-ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్, జిల్లా అధ్యక్షుడు కవురు శ్రీనివాస్, నగర అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో 'నిన్ను నమ్మం బాబు , మాకొద్దు చంద్రబాబు అంటూ నినాదాలతో ప్లకార్డులతో ప్రజలకు తెలియచేశారు. గత ఎన్నికల్లో'జాబు కావాలంటే బాబు రావాలి' అనే నినాదంలో రాష్ట్రం ప్రతీ నగరంలోఅన్నీ మీడియాల్లో విపరీతంగా ప్రచారం చేయించిన అనుభవసాలి, నీతి మంతుడు మన చంద్రబాబే అని ప్రచారాలుచేసి, అధికారంలోకి వచ్చాక ఉన్న ఉద్యోగాలను తీసేసి, ఎన్నో వేల కుటుంబాలను రోడ్డున పడేలాచంద్రబాబు చేశారన్నారు. ఆయన అనుభవంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోను ఉతుకుతున్నారని, దిక్కుతోచని స్థితిలో నేడు మన ఆంధ్రరాష్ట్రం ఉండటానికి చంద్రబాబు అవినీతే కారణమని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. ర్యాలీలో ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి, పోలు విజయలక్ష్మి, మార్తి లక్ష్మి, కార్పొరేటర్లు ఈతకోట బాపన సుధారాణి, పిల్లి నిర్మల, కోరుమిల్లి అనురాధ, బొంత శ్రీహరి, గుంటముక్కల రత్నమణి, షుక్షబ్నుమ్ అప్సర్, పెదిరెడ్ల శ్రీనివాస్, ఎం.డి.ఆరీఫ్, మాసా రామ్‌జోగ్, వాకచర్ల కృష్ణ, కాటం రజనీకాంత్, పతివాడ రమేష్, సయ్యద్ రబ్బాని, ఖాన్, సయ్యద్ హాసన్‌హాసీనా, సాలా సావిత్రి, మరుకుర్తి కుమార్, సుంకర శ్రీను, ఉప్పాడ కోటరెడ్డి, కోడికోట, భీమవరపు వెంకటేశ్వరరావు, నీలంగణపతి, గుదే రఘునరేష్, గూడాల ఆదిలక్ష్మి, ప్రసాద్, నిరీక్షణజేమ్స్, లక్ష్మి, రొక్కం త్రినాథ్, పెద్దవెంకటేశ్వర్లు, కుక్కతాతబ్బాయి, మేడబోయిన సునీల్, సుభాష్‌రెడ్డి, రేగుళ్ళ నాని, కట్టా సూర్యప్రకాశరావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

రామక ృష్ణ కు వై వి సుబ్బారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా అబద్ధాలతోనే పాలన సాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. ఉద్యో గులకు పక్కా ఇల్లు నిర్మిస్తామని లేనిపోని ఆశలు కల్పించి వారిని మోసం చేస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్ళ పేద బడుగు బలహీన వర్గాలకు చేయలేని అభివ ృద్ధి కార్యక్రమాలను ఎన్నికలు దగ్గర సమీపిస్తున్న సమయంలో హామీలు ఇచ్చి మరొకసారి మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు చంద్రబాబు హామీలు నమ్మేందుకు సిద్ధంగా లేరని తెలిపారు. ఉత్తుత్తి హామీలతో శంకుస్థాపన చేసుకుంటూ ఇంకా ప్రజలను మోసం చేయడం మానుకోవాలని హితవు పలికారు. పార్టీలు మారి స్వార్థం కోసం టిడిపిలో చేరిన నాయకుడు జ్యోతుల నెహ్రూ పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి జనాలు రాకపోవడం సిగ్గుచేటని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్ను సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని వై వి సుబ్బారెడ్డి ప్రారంభించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు బోధ రామిరెడ్డి ఇంటివద్ద సుబ్బారెడ్డికి తిలకం దిద్ది హారతి పట్టి స్వాగతం పలికారు. రామక ృష్ణ చేరికతో వైసిపి మరింత పుంజుకుంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో . కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు, పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, దవులూరు దొరబాబు,షర్మిలా రెడ్డి, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు చల్ల గళ్ళ దొరబాబు, ఉప్పలపాటి సాయి, తారకం, తదితరులు పాల్గొన్నారు. పాటు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు.

యుజ్జరౌతు విజయలక్ష్మికి మోడీ శుభాకాంక్షలు



కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ : మాజీ డిసిసిబి డైరెక్టర్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా కార్య వర్గ సభ్యురాలు యుజ్జరౌతు విజయలక్ష్మికి ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన శుభా కాంక్షలు తెలియజేస్తూ గ్రీటింగ్స్ పంపారు. అలాగే నగరంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు.గత డిసెంబర్ 21,22 తేదీలలో గుజరాత్ లోని అహ్మదాబాద్ లో బీజెపి నిర్వహించిన జాతీయ మహిళా సాధికార సదస్సులో విజయలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు



కోస్తా ఎన్‌కౌంటర్, బిక్కవోలు : బలభద్రపురంలో 8 లక్షల రూపాయలతో నిర్మించిన యాదవ కమ్యూనిటీ హాల్, 55 లక్షల రూపాయలతో నిర్మించిన జెడ్పీ హైస్కూల్‌లోని అదనపు తరగతి గదులను ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి ,మాజీ ఎఎంసి చైర్మన్ నాగేశ్వరరావు,అన్నవరం దేవస్థానం మెంబర్ దేవానందరెడ్డి ,ఎంపీపీ వేణమ్మ ,ఎఎంసి వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ,దిశ కమిటీ చైర్మన్ సూరారెడ్డి ,రంగంపేట మండల పార్టీ అధ్యక్షులు సత్తిబాబు ,పిహెచ్‌సి చైర్మన్ సురేష్ రెడ్డి ,ఎంపీటీసీలు సుబ్బారెడ్డి , లక్ష్మి తాతారావు ,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అబ్బాయి ,మాజీ సర్పంచ్ వీరభద్రారావు , గ్రామ శాఖ అధ్యక్షులు సుబ్బారెడ్డి , ఆది నారాయణరెడ్డి , దత్తుడు సుబ్బారెడ్డి ,మాజీ సర్పంచ్,ఎంపీటీసీలు, మండలగ్రామ నాయకులు పాల్గొన్నారు.

జన్మభూమి- మా ఊరు

బలభద్రపురంలో ఆరోవ విడత " జన్మభూమి- మా ఊరు " కార్యక్రమంలో భాగంగా ఒంటరి మహిళ పింఛన్లు,"సంక్రాంతి కానుక"లను లబ్ధిదారులకు ఆర్థికశాఖ మంత్రివర్యులు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పంపిణీ చేసారు.

ఆరో తేదీన పెదపాడు లో 5కే రన్

కోస్తాఎన్‌కౌంటర్, శ్రీకాకుళం :

శ్రీకాకుళం రూరల్ మండలంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పెదపాడు గ్రామపంచాయతీలో ఆదివారం ఉదయం 6 గంటలకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు మండల శాఖ అధికారులు , విద్యాశాఖ అధికారులు, పంచాయతీ శాఖ అధికారులు, ఈ పరుగుపందెం పెదపాడు అప్పన్నస్వామి కోవెల నుంచి జంక్షన్ వరకు కొనసాగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమానికి రూరల్ మండలం లో గల క్రీడాకారులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని క్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

ఢీ అంటే ఢీ

నాయకుల మాటలకు చెక్కుచెప్పాలన్న ఉద్దేశ్యంతోనే శుక్రవారం కాకినాడలో జన్మభూమి కార్యాక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కాన్యాయ్ మీదకు చోచ్చుకొచ్చి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేసారన్న వాదన బలంగా వినిపిస్తోంది. మా మోడిని అడ్డుకుంటే మేము చంద్రబాబుని అడ్డుకుంటామన్న సంకేతాలు ఇవ్వడంలో బిజెపి నాయకత్వం సక్సెస్ అయి నట్లుగా కనిపిస్తోంది. ఇదే ఇప్పుడు ఆపార్టీలో జోష్ నింపింది. ఎప్పుడైతే ముఖ్య మంత్రి కాన్యాయ్‌ని అడ్డుకున్నారో రాష్ట్ర మంతటా ఈ వార్త సంచలనంగా మారి నాయకుల మధ్య వాదోపవాదనలకు దారితీసింది. ఈవిధంగా టిడిపిపై పోరుకు కొత్త రూపు తీసుకురావడం ద్వారా పార్టీలో కార్యాకర్తలలో నూతన ఉత్సాహాన్ని ఇవ్వడంలో విజయంసాధించినట్లుగా ఆపార్టీ నాయకత్వం భావిస్తోంది. మరోపక్క టిడిపి అధినేత చంద్రబాబు తన వాహనంలోంచి దిగి బిజెపిపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ తనకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపి నాయకులు, కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తంచేయడంపై కూడా వారికి మరింత ప్రచారాన్నిచ్చింది. ఈసదర్భంగా ఓ బిజెపి మహిళానాయకురాలిపై చంద్రబాబు చూపిన అసహనం దానికి తగ్గట్టుగా ఆనాయకురాలు ధీటుగా సమాధానం ఇవ్వడం వంటివి ఇప్పుడు మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ సోషల్ మీడియాలోనూ విపరీతమైన పబ్లిసిటీని ఇచ్చాయి. ఆమహిళా కార్యకర్త వద్ద చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు కూడా హాట్‌టాపికా మారడం బిజెపికి మరింత బలాన్నిచ్చింది. ఇప్పటికే చంద్రబాబు నాయుడు బిజెపిని పూర్తి స్థాయిలో భూతిస్థాపింతం చేయడాలంటూ ప్రజనుద్దేశించి ప్రసంగిస్తుండటం దానికి తగ్గట్టుగానే బిజెపి నేతలు సమాధానాలు ఇస్తుండటంతో సరిపెటట్టకుండా ఇలాంటి వ్యతిరేక కార్యక్రమాలు చేయడం ద్వారానే టిడిపిపై తమ నిరసనను ఉధృతరూపం దాల్చేలా బిజెపి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపై ఎక్కడికక్కడ చంద్రబాబును నిలదీయాలని ఆపార్టీ భావిస్తున్నట్లుగా పార్టీనాయకుల దగ్గర నుంచి వస్తున్న సమాచరం. అటు కేంద్రం కూడా టిడిపి తాడోపేడో తేల్చు కోవాలన్న భావనలో ఉన్నట్లు చెబుతున్నారు. అలాంటి పరిస్థితులే ఇప్పుడు రాష్ట్రంలో కనిపిస్తున్నాయి. రెండు రోజుల క్రింత ప్రధానమంత్రి నరేంద్రమోడీ వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా ఇక్కడి నాయకులకు కార్యకర్తలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వడం చంద్రబాబుకు వ్యతిరేకంగా ఆయన గళం విప్పడం జరిగిన వెంటనే తరువాత రోజే చంద్రబాబు నాయుడి పర్యటన అడ్డుకోవడం వడంవంటి కార్యక్రమాలు చేపట్టడం చూస్తుంటే రానున్న రోజుల్లో వీరిద్దరి మధ్యా ప్రత్యక్ష యుద్ధం తారాస్థాయిలోకి వెళుతుందన్నది రాజకీయ పండితులు చెబుతున్న మాటలు. చంద్రబాబు పర్యటనను బిజెపి నేతలు అడ్డుకున్నందుకు ప్రతిగా టిడిపి నాయకులు కూడా ప్రతిచర్యలు చేపట్టాలన్న కసిగా ఉన్నారు. దీనిలో భాగంగా శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ఇంటికి ముట్టడి చేపట్టారు టిడిపి నాయకులు. దీంతో ఆప్రాంత మంతా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. టిడిపి, బిజెపి నాయకుల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు పార్టీ వారిని కట్టడిచేసారు. అయితే ఇదే ఇప్పుడు టిడిపి, బిజెపి మధ్య వాతావరణ స్థాయిని తెలియజేస్తోంది. రానున్న రోజుల్లో టిడిపి, బిజెపి మధ్య ఏవిధంమైన యుద్ధ వాతావరణం నొలకొంటుందోనన్న ఆసక్తిని రాజకీయ పండితులలో నెలకొంది.

జిల్లా పరిషత్ అతిథి గృహంలో రాచమర్యాదలు

పొందుతున్నవారు మద్యపానం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

గత మూడేళ్లలో నిర్వహణ వ్యయం.

సంవత్సరం.	విద్యుత్‌బిల్లు.	టెలిఫోన్‌బిల్లు.	ఇతరాలు.	మొత్తం.
2007 08	98,010	3,263	14,791	11,6,064
2008-09	1,43,393	1624	24,391	16,9,408
2009-10	1,32,942	2020	38,283	17,3,245

జడ్పీ సమావేశాల నిర్వహణా వ్యయం. 5,71,976

చైర్మన్ ఫోన్‌బిల్లుల వ్యయం రూ.71,767

జడ్పీ టీసీల జీతభత్యాల వ్యయంరూ. 11 లక్షల 28వేలు

గెస్ట్ హౌస్ నిర్వహణా వ్యయం. 1,93,381

వాహనాల ప్రయాణాల నిర్వహణ వ్యయంరూ. 4.20వేలు

కలెక్టర్ ఆధీనంలోకి వెళ్లనున్న జెడ్పీ గెస్ట్‌హౌస్ ?

జిల్లా పరిషత్ అతిథిగృహం నిర్వహణపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది.గెస్ట్‌హౌస్ నిర్వహణపై ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంభందిత అధికారులు గెస్ట్‌హౌస్ పరిశీలించి నివేదికను జిల్లాకలెక్టర్‌కు వివరించినట్లు సమాచారం.దీనితో జిల్లా కలెక్టర్ జెడ్పీ అతిథిగృహాన్ని ఆధీనంలోకి తీసుకుని నిర్వహణతీరును మెరుగుపరచాలనే ఆలోచనలో నున్నట్లు తెలుస్తోంది.ఎన్నికల కోడ్ సమీపిస్తుండడంతో ఎన్నికలు దగ్గరగా ఉండడంతో ఇటీవల కేంద్ర నుండి, రాష్ట్ర రాజధాని నుండి పరిశీలకులు,ఉన్నతాధికారులు అతిథి గృహం చూసి మోహం చాటేసి అరగంటలోనే అక్కడ నుండి వెనుదిరగడంతో జిల్లా ఉన్నతాధికారి దృష్టికి ఈ విషయం చేరడంతో అతిథిగృహం నిర్వహణ తీరుపై జిల్లా కలెక్టర్ గుర్రుగా ఉన్నట్లు తెలిసింది.

పేదలకు మెరుగైన సేవలందించాలి

ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ముందుగా అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మానవాళి ముగడకు విద్య, వైద్యం అతి ముఖ్యమైన అవసరాలని, వీటి ప్రోత్సాహాని చొరవ చూపి రంగరాయ వైద్య కళాశాల స్థాపనకు కృషి చేసిన డా.యం.వి.కృష్ణారావు, కల్నాళ డిఎస్ రాజు, పిఠాపురం మహారాజాలను, ఆర్థిక సహాయం అందించిన దాతలను స్మరిస్తూ వారి వారసులను వజ్రోత్సవం సందర్భంగా సత్కరించడం మరింత మందికి స్పూర్తి నిస్తుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సహాయం అందించేందుకు వైద్యులు సేవా దృక్పధంతో ముందుకు రావాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన సరళతర విధానాలతో యావత్ ప్రపంచం దృష్టి భారతదేశం వైపే ఉందని, 2025 నాటికి మన దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని వరల్డ బ్యాంకు, వరల్డ ఎకనామిక్ ఫోరం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐఎంఎఫ్, మూడీ రేటింగ్స్ తెలియజేస్తున్నాయన్నారు. ప్రతి పనీ ప్రభుత్వమే చేయాలనే ఆలోచనను ప్రజలు విడనాడి, సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని, పరిసరాలను, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అంతకు ముందు కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జ్యోతి ప్రజ్వలన చేసి, ఆర్ఎంసి థీమ్ సాంగ్ సిడిని, వజ్రోత్సవ వేడుకల సిడిని, సావనీర్‌ను, డా.జి.సురేంద్ర రూపొందించిన ఆంధ్రచరిత్ర డాక్యుమెంటరీని ఆవిష్కరించారు. అలాగే కళాశాల అభివృద్ధికి సేవలు అందించిన డా.సుందర శివరావు విగ్రహాన్ని, ఆర్ఎంసి, రామ్‌కోసా, జిల్లా రెడ్ క్రాస్ భవనం శిలాఫలకాలను ఆవిష్కరించారు. రామ్‌కోసా పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు, పి.వెంకటరామరాజు, జి.పుల్లారావు, కెపాళ నారాయణ, యం.చంద్రమౌళీశ్వరరెడ్డి, ఎస్ఎస్‌సి చక్రరావు, కె.పాళ.సంపత్‌కుమార్, ఎన్.నగేష్‌బాబు, వాడ్రేవు రవిలను, స్పాన్సరర్లు కె.వి.రావు, యండి కెఎస్‌పిపాళ, డా.గన్ని భాస్కరరావు, చైర్మన్, జిఎస్‌పాళ మెడికాళ కాలేజి, డా.బొల్లినేని బాస్కర్, కిమ్స్, హైదరాబాదులను ఆయన సత్కరించారు. ఉత్తమ సేవా పతకాలను డా.ఎస్.చంద్రశేఖర్, డా.వి.కె.రాజు, డా.డి.రాఘవరావులకు ప్రదానం చేశారు. కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, పార్లమెంట్ సభ్యులు డా.కె.వి.పి.రామచంద్రరావు, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్, రామ్‌కోసా ఆధ్యక్షులు డా.జి.శేషగిరిరావు, డా.జొన్నలగడ్డ సుధాకర్, డా.యంవివి ఆనంద్, డా.సి.వి.రావు, డా.వెంకట సుబ్బరాయ చౌదరి, ఆర్ఎంసి ప్రిన్సిపాళ డా.ఆర్.ఆదిమహాలక్ష్మి, పూర్వ, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ బంద్

ఒక్క ప్రక్క ప్రయివేటు ఆసుపత్రులకు బకాలు సకాలంలో చెల్లించపోవడంతో వైద్యం నిలుపుదలచేసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పేదవాడి వైద్యం అందక నానా అవస్థలు పడుతుంటే దానిని నివారించవలసిందిపోయి కొత్త పెంచామంటూ ప్రకటనలు చేయడంపై తీవ్రవిర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రాణాలతో చెలగాటం...

రాజమండ్రి గోరక్షణపేటకు చెందిన వరప్రసాద్ ఐదు రోజుల క్రితం తన తండ్రికి తీవ్ర అస్వస్థత గురికావడంతో ప్రకాష్‌నగర్‌లోని ఒక ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. చేతిలో ఆరోగ్యశ్రీకార్డు మరోవైపు తండ్రిప్రాణాలు కాపాడుకునేందుకు పోరాటం ప్రారంభించాడు. తీరా ఆసుపత్రికి వెళితే ఆరోగ్యశ్రీ సేవలను అందిచడంలేదన్న విషయాన్ని సూటిగా చెప్పకుండా ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాదంటూ తప్పించుకోజూసారు. సదరు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలుదలచేసిన విషయాన్ని బయటకు తెలియ నీయలేదు. మరోవైపు లలితానగర్‌కు చెందిన వేణు తనతండ్రి సూర్యనారాయణకు హార్ట్‌స్ట్రోక్ రావడంతో గబగబా ఆరోగ్యశ్రీకార్డు పట్టుకొని రాజ మండ్రిలోని ఒక ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆరోగ్యశ్రీ ఆసుపత్రికి వెళ్ళాడు. అక్కడ కూడా ఇదే రకమైను అనుభవం ఎదురుకావడంతో వేణు తండ్రికి ప్రాణాలమీదకు వచ్చింది. వెంట స్నేహితులు ఉండటంతో కొంత సొమ్మును అప్పటికప్పుడే సేకరించి కడితేగానీ ఆసుపత్రిలో చేర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. లేదంటే సూర్యనారాయణ ప్రాణాలు అక్కడిక్కడే గాలిలో కలిసి పోయేవి. సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్యశ్రీని ప్రాణాలను కాపాడే సంజీవనిగా పాలకులు మార్చేసారు. దీంతో ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన ప్రతీ సామాన్యుడు ప్రాణాల మీదకు వచ్చే అనారోగ్యం నుంచి తనను తాను రక్షించుకునేందుకు ఆరోగ్యశ్రీకార్డుపై నమ్మకంతో ఉన్నాడు. అటువంటి సమయంలో ఈవిధంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడం దారుణం. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయన్న విషయం తెలియకుండా ఆసుపత్రికి వెళితే భారీ మూల్యం చెల్లించే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ మూల్యం సామాన్యుడి ప్రాణాలు ప్రభుత్వాసుపత్రులను విశ్వసించలేక తప్పనిసరి పరిస్థులలో ప్రాణాలను కాపాడుకోవడానికి వెళ్లే పేదలకు ఈ తరహా చేదుఅనుభవాలు జీవితంపై విరక్తిని భయంతోకూడిన ఆందోళనను పంచుతున్నాయి. ఆరోగ్యశ్రీ వంటి అత్యవసర సేవలు పూర్తిస్థాయిలో ఒక్క రోజుకూడా ఆగకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో అమలు చేస్తే ప్రయివేటు ఆసుపత్రుల ధనదాహంముందు పేదవాడి ప్రాణాలు నిస్సాహాయంగా ఓడిపోయేపరిస్థితులు ఉండవు. ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయడంపై సర్కారీ పెద్దలకు అంతగా శ్రద్ధాసక్తులు కనిపించడంలేదు. ప్రయివేటు ఆసుపత్రులకు ఏటా వేల కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ ముసుగులో పప్పుబెల్లాల్లా పంపెడుతున్న ప్రభుత్వాలు అంతే శ్రద్ధను ప్రభుత్వాసుపత్రులను పటిష్టంచేయడంపై కనబరచకపోవడం ప్రజల దౌర్భాగ్యం. ఆరోగ్యశ్రీ పేరిట ప్రయివేటు ఆసుపత్రులలో దోపిడీ సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. సేవకన్నా కాసులమత్తే కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులకు కైపెక్కిస్తుందన్న వాదనకు ఎన్నో ఘటనలు సజీవం సాక్ష్యాలు ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయిన విషయాన్ని దాచిపెట్టడం ప్రజలను హత్యచేయడమే. జనాల ప్రాణాలతో చెలగాటమాడటమే. ఇదే గనుక కొనసాగితే సామాన్యుల జీవితం దర్భురమే. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి సరిమైన స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. సమస్య పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవాలి.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

కోస్తా ఎన్ కౌంటర్, జీలుగుమిల్లి : గ్రామాలలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కామయ్యపాలెం, రాచన్నగూడెం గ్రామాలలో శనివారం ఏర్పాటు చేసిన 6వ విడత జన్మభూమి మావూరు కార్యక్రమంలో శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రజల వద్దకు పంపి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణమే వాటిని పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. కాగ కామయ్యపాలెం పంచాయితీ పరిధిలో ఇప్పటి వరకు సుమారు 70 లక్షల రూపాయల సిమెంట్ రోడ్లు వేయించడం జరిగిందన్నారు. మరో 40 లక్షల రూపాయల రోడ్లు త్వరలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒంటరి మహిళలకు 7 వ ృద్ధాప్య 30 పెంక్షన్లు, అలాగే చంద్రన్న కానుకలు అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాసిన రాజబాబు, ఎంపీపీ చిర్రి విజయలక్ష్మి, టీడీపీ మండలపార్టీ అధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం, వైస్ ఎంపీపీ గూడపాటి అరుణ్ కుమార్ కుమార్, ఆర్డీవో కే మోహన్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ ఆర్.విజయ్ కుమార్ ఎంపీడీవో విప్పర్తి అన్నపాలిన, తలసీల్దార్ ఎం రాజశేఖరరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

ఏసీబీకి చిక్కిన అవినీతి చేప

మండల సర్వేయర్ పల్ల లా వీర వెంకట సత్యనారాయణ రెడ్డి ఈ నెల 2, 3 తేదీలలో సర్వే నిర్వహించి మేడపాటి సూర్రెడ్డిని సర్వేచేసి నందుకు గాను ఏడు వేల రూపాయలు లంచంగా ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు, దీనిపై సుర్రెడ్డి ఈ విషయాన్ని ఏసిబి అధికారుల ద ృష్టికి తీసుకురాగా పథకం ప్రకారం ఏసీబీ అధికారుల సూచన మేరకు శనివారం స్థానిక బస్టాండ్ వద్ద సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు ట్రెప్ చేసి సర్వేయర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం రాజమండ్రి ఏసీబీ కార్యాలయానికి విచారణ నిమిత్తం తరలించి ఎసిబి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ సుధాకర్ తెలిపారు.

జనవరి 7న పాల్ రాజమండ్రి రాక

వివేఖర్ల సమావేశములో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం గం॥ 3.00 ని॥లకు రాజమహేంద్రవరం వై.జంక్షన్‌లో వున్న ఆనం రోటరీ హాల్ లో తూర్పుగోదావరి జిల్లాతో పాటు వివిధ జిల్లాలనుండి వచ్చిన అభిమానులు, రాజకీయ ఔత్సాహికుల సుహృద్భావ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొంటారన్నారు.కులం, మతం, ప్రాంతీయ తత్వాలకు అతీతంగా సమ సమాజస్థాపనే ధ్యేయంగా ఈ సమావేశం జరుగుతుందన్నారు. పార్టీ నిర్మాణం-భవిష్యత్ గురించి ఆయన దిశానిర్ధేశం చేస్తారన్నారు. అనంతరం పార్టీ కో-ఆర్డినేటర్ల సమాలోచనలతో తూర్పుగోదావరి జిల్లాలో గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గం, పార్లమెంట్ నియోజకవర్గం, జిల్లాకు కన్వీనర్‌లు, కో- ఆర్డినేటర్‌లను నియమిస్తారన్నారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు, నియోజకవర్గ స్థాయిలో సమావేశాల నిర్వహణకు సంబంధించి కార్యాచరణ రూపొందిస్తారన్నారు. రానున్న ఎన్నికలలో పోటీ చేయడానికి ఔత్సాహికులనుండి ధరఖాస్తులు కూడా స్వీకరిస్తారన్నారు. గ్రామ పంచాయితీ, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజాపరిషత్, పురపాలక సంస్థలు, నగరపాలక సంస్థలు, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేయదలచుకున్నవారు ఎవరైనా సరే తమకు సంబంధించిన పూర్తి వివరాలతో ధరఖాస్తులు అందజేయవచ్చన్నారు. పార్టీ కమిటీలలోను, ఎన్నికల బరిలోనుకూడా మహిళలకు 50% రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. తమ సమస్యల పరిష్కారానికై రైతులు ముందుకొస్తే పార్టీ కమిటీలోనే కాక రానున్న ఎన్నికలలో వారిని అభ్యర్థులుగా నిలిపి వారి గెలుపుకు పార్టీ అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. గ్రామస్థాయి నుండి రాజకీయ ఔత్సాహికులే కాకుండా మేధావులు, సంఘసేవకులు, మహిళలు, రైతులు, బడుగు-బలహీన వర్గాల ప్రజలు అత్యధిక సంఖ్యలో సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేసారు. ఆసక్తిపరులు “ఆనం రోటరీ హాల్, వై.జంక్షన్, రాజమహేంద్రవరం” చిరునామాలో సోమవరం మధ్యాహ్నం హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలు కోసం 9390044032, 9390044034, 9849130141 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

వేసవిలో త్రాగు నీరు సమస్య రాకుండా తగిన చర్యలు

- ఉండి ఎమ్మెల్యే శివరామరాజు



కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : రానున్న వేసవిలో త్రాగు నీరు సమస్య తలెత్తా కుండా అన్ని చర్యలూ తీసు కుంటామని ఉండి ఎమ్మెల్యే వేటు కూరి వెంకట శివ రామ రాజు అన్నారు.6 వ విడత జన్మభూమి, మావూరూ కార్య క్రమంలో భాగంగా శుక్రవారం, శని వారం, తరటావ, కోళ్లపర్రు, రాజులపేట, గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తరటావ గ్రామంలో 7 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవ నం ప్రారంభించారు. కోళ్ల పర్రు రోడ్డు శంకు స్తాపన, రాజుల పేటలో నిర్మించే గ్రామ సమైక్య భవనం కుశంకు స్థాపన, చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ జన్మభూమి కార్య క్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకే అధికారులు ప్రజాప్రతినిధుల వెళ్లి అందజేస్తార న్నారు. గ్రామాల్లో పెన్షన్లు, త్రాగు నీరు, కరెంట్, రేషన్ కార్డులు, నూటికి నూరు శాతం ఇచ్చామన్నారు. త్వరలో అర్హులందరికీ ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మిస్తామన్నారు. కార్య క్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు మన్నే లలితా దేవి, ఆకివీడు ఏ ఎం సీ చైర్మన్ మోటుపల్లి రామ వర ప్రసాద్, ఎంపీపీ వాణి, ఎండీఓ ప్రభాకర్, ఎం అర్ ఓ నాగార్జున రెడ్డి, ఎక్సయిజ్ సీ ఐ జయరాం సతీష్, దాట్ల రామరాజు, వైస్ ఎంపీపీ రామారావు, సరస్వతి, రత్న కుమా రి, ఎంపీటీసీ నాగేశ్వర రావు, సత్యనారాయణ, అల్లు సాంబ, కిమిడి నాగరాజు, గుడి గంట్ల వేంకటేశ్వర రావు, బుజ్జి రాజు, బచ్చు సరళ కుమారి, కరెంట్ ఏ ఈ శ్రీనివాస్, ఏ ఒ శ్రీనివాస్, వి ఆర్ ఓ దానయ్య, అన్ని శకల అధికారులు ప్రజాప్రతినిధుల పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి టిడిపి కృషి





కోస్తా ఎన్ కౌటర్, రావులపాలెం : మండలంలోని ఈతకోట గ్రామ పంచాయతీ వద్ద శనివారం ఉదయం నుండి గ్రామ పంచాయతీ పత్యేక అధికారి కె.వెంకటేశ్వర్లు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి మహ్మద్ అన్వర్ అధ్యక్షత వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సభ వేదికకు ముఖ్య అధితులుగా శాసనమండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు మరియు మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందం విచ్చేసి వారు ముందుగా అందరితోను ప్రత్జి చేయించారు అనంతరం చిక్కాల బండారు మాట్లాడుతూ ర్రాష్ట ప్రభుత్వం రాష్ట పేదప్రజలుకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల ప్రక్షాళన నిలబడి ఉంది అభివృద్ధి ధేయంగా నిరంతరం కృషి చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ ర్రాష్టం విడిపోయినప్పటికీ లోటు బడ్జెట్ లోకూడా ర్రాష్ట ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఎన్నో రకాల గా ప్రజల్ని ఆదుకునేందుకు నారా చంద్రబాబు నాయుడు 24గంటలు కూడా నిద్రాహారాలు మాని రాత్రి పగలు ఎంతో కష్టపడి పనిచేయడం ఆయన ఒక్కరికే చెల్లిందని ర్రాష్టంలో బడుగుబాలహీన వర్గాలకు కుల మతాలకు అతీతంగా అను నిత్యం కృషి చేసి ఇటు ఇంటి నిర్మాణాలకు కానీ రైతులకు కానీ డ్వాక్రా మహిళసంఘాలు కు ఎస్సి ఎస్టీ వర్గాలకు కాపు సామాజిక వర్గానికి బిసి వర్గాలకు చెందిన అనేక మంది ప్రేదప్రజలుకు చేయుతను అందించాలనే ఉద్దేశంతో రుణాలు మంజూరు చేయడం రైతులకు రుణమాఫీ ఆడపడుచులుకు పది వేల రూపాయలు అలాగే భర్తల పోయిన మహిళలకు వృద్ధాప్యం చెందిన వృద్దులకు ఒంటరి మహిళలకు 200 వందల రూపాయిలు నుండి 1000 రూపాయిలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం అసంఘటిత కార్మికులకు ప్రమాదశాత్తూ మరణించిన వారికి ఐదు లక్షల రూపాయలతో చంద్రన్న భీమాతోఅనాదగా మిగిలిన కుటుంబానికి చేయుతనివ్వటం సహజ మరణనాకి రెండు లక్షలు రూపాయిలును అందజేయడం ఇలా ఎన్నో అభివృద్ధి పనులు ముందుకు సాగుతూ ఎన్నోనో సంక్షేమ పథకాలును ప్రజలకు అమలు చేస్తు అన్ని మతాల కు కులాలకు ప్రాంతాలకు గ్రామాలకు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించన ఘనత ర్రాష్ట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్కుతుందని ఆయన ప్రపంచంలో నే మహా నాయకుడుగా మనకు అండగా ఉన్నారు అటువంటి నలబై సవంత్సరాలు అనుభవము కలిగిన సీనియర్ నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా బాబుని ఎన్నోకోవాలన్నారు సామాన్యులకు 5 రూపాయలకే భోజనం స్కూల్లో విద్యార్ధులకు మధ్యాహ్నం ఉచితంగా భోజనాలు వారికి స్కాలర్ షిప్స్ అందించటం తెలుగుదేశం ప్రభుత్వం నీకె చెందిందని అన్ని రకాలుగా ఆదుకునే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని పలు పార్టీలు ఎన్నికల్లో ఓట్లు కోసం వాగ్దానాలు ఇచ్చేస్తారు తప్ప అవి కార్య రూపం దాల్చిన దాఖలాలు లేవని తమది మాటల ప్రభుత్వం కాదని చేతల్లో ప్రజలకు అందుబాటులో ఉంది ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం అని చిక్కాల అన్నారు బండారు మాట్లాడుతూ ఈ ఈతకోట గ్రామంతో ఎంతో అనుబంధం ఉన్నదని గుర్తుకుతెచ్చుకున్న దానికి సంబంధించిన గ్రామ పంచాయతీ నూతన భవనం పాఠశాల భవనాలు గ్రామంలోని సీసీ రోడ్లు సంత మార్కెట్ భవనం నిర్మాణాలను అభివృద్ధి పనులు ముమ్మరంగా చేశానని ఇక ముందు కూడా ప్రభుత్వం తరపున మరింతగా అభివృద్ధి కి కృషి చేస్తానని ఆయన అన్నారు ప్రజలందరు కూడా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ







పథకాలును వినియోగించుకోవాలని ఉదరణకు ప్రేదప్రజలు ఉచితంగా 100 యూనిట్లు లోపు వరుకు ఉచిత విద్యుత్ ను175 మంది వినియోగించు కున్నారని తెలిపారు అనంతరం గ్రామంలోని గర్భిణీ స్త్రీలుకు సామూహిక శ్రీమంతాను జరిపించారు ఈయొక్క కార్యక్రమంలో మండల పత్యేక అధికారి ఎమ్ శేషగిరిరావు తహశీల్దార్ జి వెంకటేశ్వరరాజు పిడుగు నాగమణి ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ ముద్రగడ భాగ్యరాజ్ బి మీనా భమిడిపాటి సాయిరామ్ అన0తలక్ష్మి బాలాజీ వి.యస్ యస్ కృష్ణారావు పిశ్రీహరిమురళీకృష్ణ సుజాత ఏడుకొండల లక్ష్మీపతి శేఖర్ వెలుగట్ల పద్మావతి కముజు గణపతి మసాబత్తుల సుమతి జి జానేశ్వరి గుత్తుల పట్టాభిరామరావు పెచ్చెటి చిన్నారావు యర్రంశెట్టి నాగేశ్వరరావు(బుజ్జి) ఏనుగుపల్లి వెర్రియ్య(వైవీ) బోడపాటి రాంబాబు గంద్రో తు వీరగోవిందరరావు యర్రంశెట్టి కాళీకృష్ణ మనే గోవిందు మసాబత్తుల ఆనందరావు గురయ్య నాయుడు కొవ్వూరి జగన్నాథ్ రెడ్డి కాసా విజయసాగర్ కుడిపూడి వెంకటేశ్వర్లు జనిపిరెడ్డి వెంకటసురేష్ మిరియాల రాము మండల రెవిన్యూ పంచాయతీ ప్రభుత్వ అధికారులు పోలీస్ యంత్రాగం అంగన్వాడీ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు గ్రామ పంచాయతీ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయుకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు

కలిస్తాం : ఎమ్మెల్యే గోరంట్ల



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం రూరల్ : గ్రామాలలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసు కుంటామని రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. 6వ విడత జన్మభూమి-మావూరి కార్యక్రమంలో భాగంగా శనివారం శాటిలైట్ సిటీ గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సభకు శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా అవ సరాలకు అనుగుణంగా పాలనా సాగిస్తున్నమని అన్నారు.గత జన్మ భూమిలో ప్రజలనుండి స్వీకరించిన విజ్ఞాపనలు అన్నిటినీ పరి ష్క రించటం జరిగిందని అన్నారు.ఈ జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞాపనలు అన్నిటినీ పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటామని అనతెలిపారు.గ్రామాల్లో మంచినీటి సమ స్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నిరుపేదలందరికి అర్హత ఉన్న యెడల పింఛన్లు,ఇల్లు మంజూరికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.విద్యకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలన్నిటిని ఆధునీకరించటం జరిగిందని తెలిపారు.పేదలు పై చదువులకోసం ప్రభుత్వం అన్నివిధాల సహకారం అందిస్తుందని ఆయన అన్నారు.పేదల ఆరోగ్యం కొరకు ఆసుపత్రులన్నిటిని బలోపేతం చేయటం జరిగిందని తెలిపారు.పేదలకు ఆరోగ్యం కొరకు ఎన్.టి.ఆర్.ఆరోగ్య పథకం ద్వారా కార్పొరేటర్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవాలు అందించటం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు జవాబుదారిగా పనిచేస్తుందని ఆయన అన్నారు. పేద ప్రజలందరికి ఇంటిటికి త్రాగు నీరు కుళాయిలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెపారు.రైతులను,మహిళలను అన్నివిధాల ఆదుకుని సహాయ సహకారాలు అందిస్తామని ఆయనతెలిపారు.పోలవరంప్రాజెక్టును పూర్తి చేసుకుందాం దీనివలన రాష్ట్రానికి సాగునీరు, తాగునీరు కొరత లేకుండా ఉంటుందిని ఆయన అన్నారు. నిరుద్యోగులకు భృతి కూడా ఇవ్వడం జరుగు తుందని ఆయన తెలి పారు. అనంతరం గర్భిణీలు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమంలో శాసనసభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎడి-రాంసాయి, విద్యుత్ శాఖ డి.ఈ-రాజబాబు,తహసీల్దార్ కె.పోసియ్య, ఎమ్.డి.ఓ-రమణ రెడ్డి.హౌసింగ్ డీ.ఈ-మోహనరావు,ఇతరాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా టిక్కెట్ ధరలు తగ్గించాలి

- డివైఎఫ్ఐ డిమాండ్

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : సినిమా టిక్కెట్ ధరలు తగ్గించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ థియేటర్ల యాజమాన్యాలను డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.రాజులోవ మీడియాతో మాట్లాడుతూ గతంలో 40, 60, 80 రూపాయలు ఉన్న సినిమా టిక్కెట్ ధరలు జిఎస్‌టి పేరుతో 50, 90, 120 రూపాయలుకు పెంచారని, కొత్త సినిమా రిలీజ్, పండగ రోజుల్లో 200 రూపాయలు వరకూ టిక్కెట్ వసూలు చేస్తున్నారని తెలిపారు. 28% జిఎస్‌టి 18% కి తగ్గించిన తరువాత కూడా టిక్కెట్ ధరలు తగ్గించలేదని విమర్శించారు. వెంటనే సినిమా టిక్కెట్ ధరలు తగ్గించాలని థియే టర్లలో మంచినీళ్ళు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదనే నిబంధన ఉన్నా దానిని అమలు చేయలేదన్నారు. కొన్ని థియేటర్లలో బాత్‌రూమ్‌లు అద్వానంగా ఉన్నాయని తిను బండారాలు అధిక రేట్లకు విక్రయిస్తున్నారని, ధరలు తగ్గించాల న్నారు. బ్లాక్ టిక్కెట్లు విక్రయాలను ఆపాలని డిమాండ్ చేసారు. సినిమా థియేటర్‌లు నిబంధనలు పాటించాలని అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేకుంటే ఆందళన చేస్తామని హెచ్చరించారు.

అనాథాశ్రమంలో అన్నదానం



కోస్తా ఎన్ కౌంటర్, జగ్గంపేట : మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ పరిధిలో గల భగత్ సింగ్ నగర్ నందు వున్న శశి అనాథాశ్రమంలో శనివారం పేదలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అనాథాశ్రమం నిర్వాహకులు నీలి నరసింహారావు మాట్లాడుతూ జగ్గంపేట కు చెందిన ఎస్ ఎస్ శివారెడ్డి (ఇంజనీర్)వారి నాన్నగారు స్వర్గీయ శ్రీ రామచంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలి పారు. అనాథలను అక్కున చేర్చుకుని ఆదరి స్తున్న శశి అనాథాశ్రమానికి తనవంతు ప్రోత్సాహాన్ని అందిస్తున్న వారందరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు పేద అనాథలకు అన్నదానం చేయాల నుకున్నవారు తన సెల్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవల సిందిగా ఆయనకోరారు సెల్ :9866946858 గా తెలిపారు.

తాగునీటి సమస్య లేకుండా చేస్తా



కోస్తా ఎన్‌కౌంటర్, శంఖవరం : ప్రతి గ్రామాలలోనూ రానున్న రోజుల్లో త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే తమ లక్ష్యమని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు అన్నారు మండల కేంద్రమైన శంఖవరంలో రూ 50 లక్షలు వ్యయంతో నిర్మించనున్న మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని గ్రామాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు రోడ్లు విద్యుత్తు ఇళ్ల నిర్మాణం నూతన పింఛన్లు వంటివి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంట్లోనూ లబ్ధి


వైఎస్సార్ పార్టీ ఉండి నియోజక కన్వీనర్ పీ వీ ఎల్ నరసింహ రాజు



కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : ఆకివీడు లోని కొన్ని వార్డులలో తీవ్ర మంచినీటి సమస్య వుందని, అధికారంలోకి రాగానే మొదటి ప్రాధా న్యత మంచినీటి సమస్య పరిష్కారానికి ఇస్తామని, ఉండి నియోజక వర్గ వైఎస్సార్ పార్టీ కన్వీనర్ పీ వీ ఎల్ నరసింహ రాజు అన్నారు. రావాలి జగన్ కావాలి జగన్ కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం సాయం కాలం ఆకివీడు ముస్లీం వీధిలో పీ వీ ఎల్ పర్యటించారు. ఈ సంద ర్భంగా నవరత్న పథకాలు ప్రజలందరికీ వివరంచారు. నవరత్న పథకాల ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరు తుంది అన్నారు. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రైతులకు లబ్ధి, ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా విద్యార్థులకు, ఆరోగ్య శ్రీ ద్వారా అన్ని రకాల ఆపరేషన్స్ ఉచితంగా చేస్తారన్నారు. జల యజ్ఞం, అంచెల వారీగా మద్య పాన నిషేదం, అమ్మ వడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వంటి అనేక సంక్షేమ పథకాలతో పేదవాడికి సేవ చేసేం దుకు కృషి చేస్తరని పీ వీ ఎల్ అన్నారు. ప్రజలందరూ జగన్ మోహన్ రెడ్డికి, ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యాక్రమంలో మండల కన్వీనర్ కేసి రెడ్డి మురళీ, నంద్యాల లక్ష్మీ సీతా రామయ్య, హుస్సేన్, మేక పార్వతీ, ఎంపీటీసీ లు అంబటి రమేష్ పుప్పాల పండు, మోర జోతి, జక్కి, జహంగీర్, సిద్ది క్, షాబిర్, కటింగ్ ఆ రిఫ్, మాబు, జమిర్, గుల్లి పల్లి ఆధారావు, వేగేశ్న రామరాజు, తోట శివాజీ, డిలక్స్ శ్రీను, సిరపు శ్రీను, రంభ శివ, పాగొలు రాజు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కొవ్వూరులో జన్మభూమి-మా ఊరు





కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి గణేష్ బాబు తెలిపారు. శనివారం కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు గ్రామం లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఎంఈవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అంగన్వాడీల ఆధ్వర్యంలో సీమంతాలు ఏర్పాటు చేశారు.



చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు.అనంతరం ఎం ఈఓ గణేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాలను ప్రజలు అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఈవోపీఆర్డీ మణీశ్వర రావు, ఎంపీటీసీలు గొల్లపల్లి వరలక్ష్మి రాజా, పేసంగి వరలక్ష్మి వర్మ, జీ తాతబాబు, డి.రవి, ఐ వీరబాబు, వివిధ శాఖల అధికారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సమానత్వమే ప్రభుత్వ లక్ష్యం



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : సమాజంలో పేదరికం శాశ్వతంగా తొలగించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తూ ఉందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఇందులో భాగంగానే ఎస్సీ ,బీసీ కార్పొరేషన్లకు అదనంగా కాపు, బ్రాహ్మణ, వైశ్య కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆయా వర్గాల్లో ఈ నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. కాకినాడ రూరల్ మండలం గంగరాజు నగర్ కు చెందిన ఆలపాటి శ్రీరామ్ మూర్తి కి రూ 2 లక్షల సబ్సిడీ తో కలిపి ఏడున్నర లక్షల విలువైన షిఫ్ట్ డిజైర్ కార్ ను బ్రాహ్మణ కార్పొరేషన్ తరపున అందజేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో కారు తాళాలను లబ్ధిదారునికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు అంటూ దీవించే బ్రాహ్మణులు చేసిన మేలు మర్చిపోరని, చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మేలు గుర్తించి మళ్ళీ చంద్రబాబు రావాలి తెలుగుదేశం అధికారం చేపట్టాలని దీవించాలని కోరారు .జిల్లాకు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రెండు కార్లు వచ్చాయి అని ఇందులో ఒకటి కాకినాడ రూరల్ కి ఇచ్చారు అన్నారు. రెండో విడతలో మరిన్ని కార్లు వస్తాయని తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డీ ఎల్ ఓ సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల సబ్సిడీతో 30 కార్లను కార్పొరేషన్ చైర్మన్ సమకూర్చారు అన్నారు. వీటికి రుణాలను బ్యాంకులపై ఆధారపడ కుండా నేరుగా బ్రాహ్మణ కార్పొరేషన్ అనుబంధమైన క్రెడిట్ సొసైటీ ఇవ్వడం జరిగింది అన్నారు.ఎమ్మెల్యే గా ఆనంతలక్ష్మి గెలిస్తే చంద్రబాబు గెలుస్తున్నారు అని అందువల్ల ఎమ్మెల్యే కి ఓటు వేస్తే చంద్రబాబు కి ఓటు వేసినట్లు అన్నారు. కార్లు పొందిన లబ్ధిదారులు సక్రమంగా రుణాలు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కళ్యా ణ్, కామేశ్వరరావు, ఫణి కుమార్, అల్లం రాజు బాబీ, గుబ్బల ప్రసాద్, గుడిపాటి బంగారం, పెద్దలు పాల్గొన్నారు.

న్యాయవాదులకు భద్రత, సంక్షేమం కల్పించాలి

- మేడా శ్రీనివాస్

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : సమాజానికి ఎంతో ఆదర్శ వంతమైన న్యాయవాద వృత్తికి, న్యాయవాదులకు ప్రభుత్వ భద్రత, సంక్షేమం కొర వడిందని, న్యాయవాదులను ప్రభుత్వం ప్రోత్సహించా ల్సిన అవసరం ఎంతైనా వుందని రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన హైకోర్టును ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడం ఆనంద కరమైనప్పటికి మెజార్టీ న్యాయవాదుల మనోవేదనను పరిగణనలోకి తీసుకోకపోవటం ఆవేదన కలిగిస్తోందని ఆయన ముఖ్యమంత్రికి లేఖ ను వ్రాసారు. తుళ్లూరు మండలం నేలపాడులో హైకోర్టును ఏర్పాటు చేసి హైదరాబాద్ నుండి న్యాయవాదులను తరలి రావాలని ప్రభుత్వం కోరటం తప్ప అలా వచ్చేవారికి ఏవిధమైన సౌకర్యా లను కల్పిస్తారో చెప్పాలన్నారు. న్యాయవాదుల నివాస, కార్యాలయాలకు అను కూలమైన ఏర్పాట్లు చేయాలన్నారు. మారిన సామాజిక, సాంకేతిక మాధ్యమాల కారణంగా న్యాయవాదులకు సామాజిక భద్రత, చట్ట పరమైన భద్రతల కోసం ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆంధ్రా, తెలంగాణ ఉమ్మడి హైకోర్టు నుండి నేలపాడులోని హైకోర్టుకు తరలివచ్చే నిరుపేద, మధ్యతరగతి న్యాయవాదుల ఇళ్ల అద్దెలకు, కార్యాలయాల నిర్వహణకు ప్రతినెలా రూ.5 వేలను ప్రభుత్వం మంజూరు చేయాలని, రవాణా సౌకర్యంలో 50 శాతం రాయితీని పదేళ్లపాటు కొనసాగించాలని మేడా శ్రీనివాస్ కోరారు. ఎపి న్యాయవాదులు అందరికి రవాణా చెక్‌పోస్టుల వద్ద ఉచిత రవాణా కల్పించాలని, అన్ని ప్రాంతాల న్యాయవాదులను ప్రోత్స హించేందుకు కక్షిదారుల సౌకర్యార్థం విశాఖపట్నం, రాజమండ్రి, కర్నూలు ప్రాంతాలలో హైకోర్టు బెంచ్‌లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. నిరుపేద, మధ్యతరగతి న్యాయవాదులకు 500 చదరపు గజాల ఇళ్ల స్థలాలను నేలపాడుకు సమీపంలో ఉచితంగా కల్పించాలని కోరారు. న్యాయవాదులందరికి, వారి కుటుంబీకులకు వయోపరిమితి లేని మెరుగైన వైద్య సౌకర్యం నిమిత్తం రూ.10 లక్షలకు తగ్గని ఉచిత ఆరోగ్యబీమా సౌక ర్యం కల్పించాలని లేఖలో మేడా శ్రీనివాస్ కోరారు. నిరుపేద, మధ్యతరగతి న్యాయవాదుల బిడ్డలకు అవసరమైన మెరుగైన విద్యాభ్యాసం నిమిత్తం అయ్యే ఖర్చులో 50శాతం ప్రభుత్వమే భరించాలన్నారు. న్యాయవాదు లపై వచ్చే ఆరోపణలపై విచారణకు ప్రత్యేకమైన న్యాయవాదుల కమిషన్‌ను ఏర్పరచి ఆరు నెలలు గడువులో విచారణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. న్యాయవాదులపై అక్రమ ఫిర్యాదులు చేసి మానసిక వేదనకు గురి చేసేవారిని గుర్తించి వారిపై కాలయాపన లేని చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. నిరుపేద, మధ్య తరగతి న్యాయవాదులందరికి 50 శాతం రాయితీతో వడ్డీ లేని విధంగా బ్యాంకుల నుండి నేరుగా కార్లు, ద్విచక్ర వాహనములు ఇప్పించాలని ఆయన కోరారు. నూతన ఎపి హైకోర్టులో గల న్యాయ వాదుల సంఘానికి, బార్ కౌన్సిల్‌కు, న్యాయవాదుల సంక్షేమానికి అవసరమైన సౌకర్యాలు, అవసరాలకు ప్రభుత్వ బడ్జెట్ నుండి 200 కోట్లు కేటాయించాలని ఆయన కోరారు. ఒక న్యాయవాదిని అరెస్టు చేయటానికి బార్ కౌన్సిల్ అనుమతిని తప్పనిసరి చేయాలన్నారు. న్యాయవాదుల సమస్యలు, సంక్షేమం, భద్రతపై తాము తెలియచేసిన అంశాలపై ప్రభుత్వం స్పందించాలని ఆయన లేఖలో కోరారు.

చిన్ననాటి నుండే ఫైర్ బ్రాండ్!



బాలీవుడ్ క్వీన్‌గా పేరుతెచ్చుకున్న కంగనా రనౌత్ సినిమాల్లో బోల్డ్ పాత్రలు పోషించడమే కాకుండా నిజజీవితంలో కూడా బోల్డ్ గా ఉంటుంది. ఏ విషయం పైన మాట్లాడాల్సి వచ్చినా కుండ బద్దలు కొట్టినట్టు తన మనసుకు అనిపించింది మాట్లాడుతుంది. అలా మాట్లాడినందుకు వివాదాలలో ఇరుక్కున్న సందర్భాలు బోలెడు. అయినా తన పంథా మార్చుకోకుండా ముందుకు వెళ్తోంది కంగన. కంగన ప్రస్తుతం 'మణికర్ణిక- ది క్వీన్ అఫ్ ఝాన్సి' ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇలా ఒక ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లైంగిక వేధింపుల గురించి ఒక బాంబు పేల్చింది. తనకెదురైన సమస్యకు బాధపడుతూ కూర్చోకుండా 16 ఏళ్ళ వయసులోనే మొదటి సారి లైంగిక వేధింపులపై కేసు ఫైల్ చేసినట్టు తెలిపింది. మహిళా సాధికారిత గురించి మనసులో ఆలోచన రాకముందే మహిళలకు సాధికారత ఉండాలని తాను భావిస్తానని తెలిపింది. అంటే.. కంగన చిన్ననాటి నుండే ఫైర్ బ్రాండ్ అన్నమాట! ఇదిలా ఉంటే 'మణికర్ణిక' రిపబ్లిక్ డే వీకెండ్ లో జనవరి 25 న విడుదల కానుంది. ఈ సినిమాలో వీరనారి ఝాన్సి రాణి పాత్రలో నటించింది. ఈపాత్ర కోసం గుర్రపు స్వారీ.. కత్తి యుద్ధం లాంటి వాటిలో ప్రత్యేక శిక్షణ తీసుకొని మరీ నటించింది. మెజారిటీ భాగం సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత దర్శకుడు క్రిష్ తప్పుకోవడంతో కంగన దర్శకత్వ భాద్యతలు చేపట్టి సినిమాను దిగ్విజయంగా పూర్తి చేసింది.

ఓ ఇంటివాడైన నటుడు నోయెల్



ర్యాపర్, నటుడు నోయెల్ ఓ ఇంటివాడయ్యారు. ఆయన నటి ఎస్తేర్ నోరోన్హాను వివాహం చేసుకున్నారు. క్రైస్తవ మత పద్ధతిలో వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పెళ్లిలో దిగిన ఫొటోను నోయెల్ ట్విటర్ వేదికగా పంచుకున్నారు. తాము ఇప్పుడు ఇద్దరు కాదని, ఒక్కటే అని అన్నారు. తన హృదయానికి ఆమే రాణి అని నోయెల్ ట్వీట్ చేశారు. అందరి ఆశీస్సులు కావాలని కోరారు. వీరి వివాహానికి ఎస్.ఎస్. రాజమౌళి, రమ కూడా హాజరయ్యారు. మంగళూరులో వీరి వివాహం జరిగినట్లు తెలిసింది. నోయెల్ నటుడిగానే కాకుండా గాయకుడిగానూ గుర్తింపు పొందారు. ఆయన 'మగధీర', 'ఈగ', 'కుమారి 21 ఎఫ్', 'నాన్నకు ప్రేమతో', 'ప్రేమమ్', 'రంగస్థలం', 'హలో గురు ప్రేమ కోసమే','పడి పడి లేచె మనసు' తదితర చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. మంగళూరుకు చెందిన ఎస్తేర్ నోరోన్హా '1000 అబద్ధాలు' సినిమాతో కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. తేజ దర్శకత్వం వహించిన ఈ సినిమా విజయం సాధించలేకపోయింది. ఆ తర్వాత 'భీమవరం బుల్లోడు', 'జయ జానకి నాయక' తదితర సినిమాల్లో నటించారు. అంతేకాదు ఆమె పలు హిందీ, కన్నడ భాషల్లోనూ నటించారు. ఆమెతో కలిసి నోయెల్ ఓ మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించారు. గత కొన్ని రోజులుగా వీరు ప్రేమలో ఉన్నారు. ఇటీవల నిశ్చితార్థం జరిగింది. కాగా, వివాహ బంధంతో ఒక్కటయ్యారు.

మిల్కీ ఒప్పకోలేదట..



హిందీ సూపర్ హిట్ సినిమా 'క్వీన్' తెలుగులో 'దట్ ఈజ్ మహాలక్ష్మి' పేరుతోనూ.. తమిళంలో 'ప్యారిస్ ప్యారిస్' పేరుతోనూ రీమేక్ అవుతున్న సంగతి తెలిసిందే. తెలుగులో మిల్కీ బ్యూటీ తమన్నా లీడ్ రోల్‌లో నటిస్తుంటే తమిళంలో చందమామ కాజల్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. కొద్దిరోజుల క్రితం ఈ సినిమాల టీజర్లు రిలీజ్ అయ్యాయి. రెండింటిలో తమిళ టీజర్ సూపర్‌గా క్లిక్ అయింది. తెలుగు టీజర్ సోసోగా ఉందని అనిపించుకుంది. కారణం ఒక్కటే. తమిళం టీజర్లో కాజల్ బ్రెస్ట్‌ను మరో నటి ఎల్లి అవ్రామ్ అలా చిలిపిగా నొక్కడమే. ఈ సీన్ అసభ్యంగా ఉందని కొంతమంది జనాలు మొత్తుకున్నారు గానీ ఇలాంటి విమర్శలతో సంబంధం లేకుండా టీజర్‌కు భారీ రెస్పాన్స్ వచ్చింది. ఈ సీన్ వివాదంగా మారేసరికి దర్శకుడు రమేష్ అరవింద్ మాట్లాడుతూ "ఒరిజినల్ సినిమాలో ఉన్న సీన్‌నే మేము చిత్రీకరించాము గానీ సెన్సేషన్ క్రియేట్ చెయ్యాలనే ఆలోచన మాకు లేదు" అంటూ క్లారిటీ ఇచ్చాడు. కానీ తెలుగు రీమేక్ లో ఎందుకు ఆ సీన్ లేదు? తెలుగులో కూడా అదే సీన్‌ను ఉంచుదామని దర్శకుడు చెప్పినా తమన్నా మాత్రం ఒప్పుకోలేదట. సీన్ వల్గర్‌గా ఉంది కాబట్టి వద్దని చెప్పిందట. దర్శకుడు ఎంత ఒప్పించేందుకు ప్రయత్నించినా తమన్నా ఒప్పుకోకపోయేసరికి ఆ సీన్‌ను చిత్రీకరించకుండా వదిలేశారట. ఇప్పుడు చూస్తేనేమో తెలుగు టీజర్ కంటే తమిళ టీజర్‌కు స్పందన ఎక్కువగా ఉంది. ఇప్పటికైనా సమయం మించి పోలేదు కాబట్టి మనసు మార్చుకొని ఆ సీన్‌ను పెడతారా లేదంటే ఆ సీన్ లేకుండానే సినిమాను రిలీజ్ చేస్తారా అనేది వేచి చూడాలి.

రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే టిడిపి లక్ష్యం : ఎమ్మెల్యే





కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : నవ్యాంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడిన టిడిపి లక్ష్యమని రూరల్ ఎమెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కాకినాడ రూరల్ మండలం రేపూరు గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం రూరల్ ఎంపీడీవో సుభాషిని అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా వందే మాతరం ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం చేసిన నమ్మక ద్రోహులకు ప్రజాస్వామ్యయుతంగా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో అర్హులై లబ్ధిపొందనీ వారు ఎవరైనా ఉంటే తమకు ఫిర్యాదు చేసి లబ్ది పొందాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వీక రించారు. అనంతరం అంగన్వాడీల ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు ఎమ్మెల్యే చేతులమీదుగా ఘనంగా చేశారు. చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రీ వెంకట రాజు, జడ్పిటిసి కో ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్ గౌడ్, ఎంపీటీసీ పెండెం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి బి గోవిందరాజులు, వీఆర్వో ప్రభుదాస్, వివిధ శాఖల అధికారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.





సంక్షేమ పథకాలతో గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే వేగుళ్ళ



కోస్తా ఎన్‌కౌంటర్, కపిలేశ్వరపురం : సంక్షేమ పథకాలు అమలు ద్వారా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లు నియోజవర్గ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు .ఆరో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అచ్యుతాపురం, నల్లూరు ,మాచర కోరుమిల్లి గ్రామాల్లో ప్రత్యేక అధికారి టి వి వి సత్యనారాయణ అధ్యక్షతన ఎమ్మెల్యే వేగుళ్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన నాలుగున్నర ఏళ్లల గ్రామాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టే మన్నారు. రాష్ట్రం లో బడ్జెట్ లో ఉన్న రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు మళ్లీ టిడిపికి ఓటు వేసి పట్టం కట్టాలన్నారు. అనంతరం వివిధ సమస్యలపై అధికారులు అర్జీలు స్వీకరించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు బుర్ర కథ రూపంలో చంద్రన్న కానుకలు పలు పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అచ్యుతాపురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని డివిజనల్ ప్రత్యేక అధికారి కే రాములు, మెప్మా పిడి ఉమామహేశ్వరరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాదా వెంకట రాంబాబు , మండల టిడిపి అధ్యక్షుడు ముత్యాల వెంకటరావు ,మండల టిడిపి అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్ ,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్ , ఎంపీడీవో పి అబ్రహం లింకన్, తాసిల్దార్ సాయి సత్యనారాయణ ,ఈ ఓ పి సురేష్, ఏ పి ఓ కవిత , ఐ కె పి సి డి పి వో విజయశ్రీ, కార్యదర్శులు కే రామకృష్ణ, దుర్గాప్రసాద్, శివ చక్రవర్తి , చిన్ని బాబు పలు శాఖల అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

14న మకర జ్యోతి దర్శన మహోత్సవం

- అయ్యప్ప స్వామికి తిరువాభరణాల అలంకరణ
- అన్నదానానికి కోటి రూపాయలతో ఫండ్
- శ్రీ ధర్మశాస్త ఆధ్యాత్మిక సంస్థ ప్రతినిధులు



కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : జనవరి 14న అయ్యప్ప స్వామికి తిరువాభరణాలు, మకర జ్యోతి దర్శన మహోత్సవం జరగనుందని శ్రీ ధర్మశాస్త ఆధ్యాత్మిక కేంద్రం ప్రతినిధులు భక్తులకు తెలియజేశారు. శనివారం ఉదయం గౌతమీ ఘాట్ దగ్గరలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆలయ వ్యవస్థాపకులు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ 14న మధ్యాహ్నం 2గంటలకు జక్కంపూడి స్వగృహం నుండి టిటిడి కళ్యాణ మండపం, దేవి చౌక్, కోటగుమ్మం, మెయిన్ రోడ్డు, డీలక్స్ సెంటర్ మీదుగా ఆలయమునకు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. అనంతరం స్వామివారికి తిరువాభరణాలు అలంకరించి మకరజ్యోతి దర్శనం జరుగుతుందని తెలిపారు. రాత్రి 10 గంటలకు పవళింపు సేవ మరియు భక్తులకు ప్రసాద్ వితరణ జరుగుతుందని తెలిపారు. ఈ మహత్కార్యంలో గురు స్వాములు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేసి స్వామివారి అనుగ్రహం పొందాలని కోరుతున్నారు. ఆలయ ట్రస్టీలు చల్లా శంకర్రావు మాట్లాడుతూ ప్రతి రోజు ఆలయంలో గణపతి హెూమం చేస్తున్నామని, విజయదశమి నుండి సంక్రాంతి వరకు అయ్యప్ప , భవాని ,శివ మాల దారులకు భోజనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్నదానానికి ప్రతి ఏటా మంతెన కేశవ రాజు జక్కంపూడి రాజా, దవులూరి రామకృష్ణ లక్ష రూపాయలు విరాళం చినట్లు తెలిపారు. భవిష్యత్తులో అన్నదానానికి ఇబ్బంది లేకుండా కోటి రూపాయలతో నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే 65 లక్షలకు డిపాజిట్ చేరిందని తెలిపారు. మంతెన కేశవ రాజు మాట్లాడుతూ తిరువాభరణాలు మహెూత్సవానికి గరుడ పక్షులు తిరిగి రావడమే ఈ ఆలయ ఖ్యాతిని తెలుపుతుందని వివరించారు. ఆమంచి ఆంజనేయ గురుస్వామి మాట్లాడుతూ శబరిమలైలో 12లోపు,50 సంవత్సరాలు దాటిన స్త్రీలకు మాత్రమే ప్రవేశం ఉందని, ఆంధ్రా లోని అయ్యప్ప ఆలయాల్లో ఎవరైనా ప్రవేశించవచ్చని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అంతే కానీ శబరిమలై ఆలయ ధర్మాన్ని వివాదం చేయటం తగదన్నారు. శబరిమలైలో నియమాలకు విరుద్ధంగా వయస్సులో ఉన్న మహిళల ప్రవేశాన్ని నిరసిస్తూ 6న ర్యాలీ చేస్తున్నామని తెలిపారు. కంబాల చెరువు కంటిపూడి స్టిల్స్ నుంచి సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరి అయ్యప్ప స్వామి గుడి వరకు పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : సంక్రాంతి పండగ సందర్భంగా మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో అజ్జరపు లక్ష్మి, సుందరరావు మెమొరియల్ క్రికెట్ టోర్నమెంట్ స్థానిక లాలాచెరువు శశిగ్రౌండ్‌లో శనివారం ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిసిసి ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ పంతం కొండలరావు, వైఎస్సార్‌సిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గుత్తుల మురళీధర రావు, స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం వ్యవస్థాపక కార్యదర్శి గుబ్బల రాంబాబు, మాజీ కార్పొరేటర్ కంచుమర్తి చంటిలు ముఖ్యఅతిధిలుగా పాల్గొన్నారు. టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్‌ను లాంఛనంగా వారు ప్రారంభించారు. 44,50,1 వార్డుల పరిధిలో ఈ పోటీలు జరుగుతాయి. 30 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ నెల 12వ తేదీన విజేతలకు బహుమతి ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమంలో కంచి శేఖర్‌బాబు, అజ్జరపు రమేష్, విజ్జన మధు, మోతుకూరి రామకృష్ణ, హరీష్, ప్రసన్న, రమేష్, శ్రీను, దీపు, కుమార్, సుధాకర్, హర్ష తదితరులు పాల్గొన్నారు.



విలేజ్ పార్కు నిర్మాణానికి స్థల పరిశీలన



కోస్తా ఎన్ కౌంటర్ కాకినాడ రూరల్ : మండలం రేపూరు గ్రామంలో విలేజ్ పార్క్ నిర్మించేందుకు శనివారం ఎంపీడీవో సుభాషిని స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపూరు విరాట్ సాయి ఆలయం ఎదురుగా ఉన్న 55 సెంట్ల స్థలంలో పార్కు నిర్మించేందుకు ప్రతి పాదన చేస్తున్నామన్నారు. ఇక్కడ పార్క్ నిర్మించడం వల్ల చుట్టుపక్కల ప్రజలకు ఆహ్లాదంగా ఉంటుందని, అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ పరిశీలనలో పంచాయతీ కార్యదర్శి బి గోవిందరాజులు,రేపూరు ఎంపీటీసీ పెండేం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20